భూసేకరణపై దృష్టి సారించాలి

పెద్దపల్లి కమాన్: మాట్లాడుతున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, సెప్టెంబర్3: సింగరేణి కింద చేపట్టాల్సిన భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయడంపై అధికారులు దృష్టి సారించాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. సింగరేణి ఆర్జీ 1, 2, 3 పరిధిలో పెండింగ్ భూ సేకరణపై మంగళవారం జిల్లా కేం ద్రంలోని కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్‌తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డారు. ఆర్జీ 1, 2, 3 పరిధిలోని రామగిరి మంథని, రామగుండం మండలాల్లో పెం డింగ్ భూ సేకరణ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. ఆర్ అండ్ ఆర్ ప్రక్రి య పూర్తి చేసిన బాధితులు ఇండ్లు ఖాళీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన వారికి డిఫాల్ట్ నోటీసు జారీ చేయాలని ఆదేశించారు. ఆర్డీవోలు బీ గంగ య్య, హనుమా నాయక్, సింగరేణి, రెవెన్యూ, అధికారులు పాల్గొన్నారు.

అభ్యసన సామర్థ్యాల పెంపునకు కార్యాచరణ

పెద్దపల్లి కమాన్, సెప్టెంబర్ 3 : ప్రభు త్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల కనీస అభ్యసన సామర్థ్యం పెంపునకు పటిష్ట కార్యాచరణ రూపొందించి అమలు చే యాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రధానోపాధ్యాయులకు సూచించారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులకు నిర్వహించిన లెర్నింగ్ ఇంప్లిమెంట్ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. హైస్కూల్ లెవల్ ప్రతి విద్యార్థి తన తరగతికి సంబంధించిన అభ్యసన సామర్థ్యాలు సాధిం చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. పదో తరగతి విద్యార్థుల కోసం అదనపు తరగతులు నిర్వహించి వారి సందేహాలను నివృత్తి చేయాలన్నా రు. ఈ ఏడాది ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని హెచ్ఎంలకు సూచించారు. డీఈవో డీ మాధవి, జిల్లా అకాడమిక్ అధికారి పీఎం షేక్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సంబంధిత పాల్గొన్నారు.

కొలనూర్ రైల్వే స్టేషన్‌లో హాల్టింగ్ కోసం వినతి

ఓదెల, సెప్టెంబర్ 3: కొలనూర్ రైల్వే స్టేషన్‌లో పలు రైళ్లకు హాల్టింగ్ కల్పించాలని కోరుతూ పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణకు మంగళవారం వివిధ గ్రామాల నాయకులు వినతి పత్రం అందజేశారు.కాల్వశ్రీరాంపూర్‌కు వెళ్తున్న ఎంపీని కొలనూర్‌లో ఆపి రైల్వే సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. కొలనూర్ స్టేషన్ పెద్దపల్లి నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు ముఖ్య కూడలిగా ఉన్నందున ఇక్కడి నుంచి అనేక గ్రామాల ప్రజలు రైలు ద్వారా ప్రయాణించనున్నట్లు పేర్కొన్నారు. కొలనూర్‌లో కాగజ్‌నగర్, తిరుపతి ఎక్స్‌ప్రెస్ రైళ్ల హాల్టింగ్‌తో పాటు రద్దయిన నాగపూర్- కాజీపేట ప్యాసింజర్ రైలును పునరిద్ధరిస్తే ఈ ప్రాంత ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. కొలనూర్, ఓదెల, పొత్కపల్లి స్టేషన్లలో కనీస సౌకర్యాలు కల్పించడంతో పాటు ఆర్ఓబీ బ్రిడ్జిల పనులను వెంటనే ప్రారంభించేలా చూడాలని కోరారు. ఇక్కడ గుండేటి ఐలయ్యయాదవ్, అల్లం సతీశ్, సామ రాజేందర్, గాజుల శివశంకర్, సాగర్, రవీందర్, కొమురయ్య పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

పాలకుర్తి, సెప్టెంబర్3: కేశోరాం కాంట్రాక్టు కార్మికుల సమస్యలను యాజమాన్యం పరిష్కరించాలని యూనియన్ అధ్యక్షుడు కౌశిక హరి పేర్కొన్నారు. మంగళవారం కర్మాగారంలో కార్మికులతోపాటు, యాజమాన్యంతో చర్చలు జరిపారు. కాంట్రాక్టు కార్మికులకు బేసిక్‌లతోపాటు, ఇతర సమస్యలు ఈనెలలోగా పూర్తిచేయాలని కోరారు. హెచ్ఆర్ వైస్ ప్రెసిడెంట్ పార్థసారథితో చర్చలు జరిపారు. యూనియన్ ప్రధానకార్యదర్శి మాదాసు శ్రీనివాస్, నాయకులు పెరుమండ్ల రమేశ్ గౌడ్, బత్తి ని సతీస్‌గౌడ్, వేల్పుల సంపత్, రాజయ్య, బైరి రామకృష్ణ తీగల తిరుపతి, సాదిక్, పూసాల ప్రసాద్ పాల్గొన్నారు.

ఎల్లంపల్లికి వరద ఉధృతి

ప్రాజెక్టును సందర్శించిన మంత్రి, ఎమ్మెల్యే

పెద్దపల్లి, సెప్టెంబర్ 3(నమస్తే తెలంగాణ): ఎగువన కురుస్తున్న వర్షాలతో ఎల్లంపల్లికి వరద పోటెత్తుతున్నది. ఎగువన శ్రీరాంసాగర్, బాబ్లీ ప్రాజెక్టులను గేట్లు ఎత్తడంతో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు వరద ఉధృతి ప్రవహిస్తున్నది. ఎగువ నుంచి 4,72,354క్యూసెక్కుల వరద వస్తున్నది. ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 20.17 టీఎంసీలు కాగా, 32గేట్లు ఎత్తి 472354క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. దిగువన ఉన్న పార్వతీ బ్యారేజీలో నీటిని నిల్వ ఉంచవద్దని డ్యాం సేఫ్టీ అధికారులు సూచించడంతోబ్యారేజీలలోని మొత్తం గేట్లను ఎత్తి దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో ఎల్లంపల్లి దిగువన గల రామగుండం, గోదావరిఖని, మంథని గోదావరి తీరానికి వరద పోటెత్తడంతో ఉగ్రరూపంలో గోదావరి ప్రవహిస్తున్నది. దీనికి తోడు మానేరు సైతం వరదతో ప్రవహిస్తుండగా భారీగా వచ్చి మంథని మండలం వెంకటాపూర్ వద్ద గల గోదావరిలో కలుస్తున్నది. అటు గోదావరి, మానేరు నదులు ఉగ్రరూపంలో ప్రవహిస్తుండటంతో కాళేశ్వరం దిగువకు వరద పోటెత్తింది. వాగులు, వంకలు, చెరువులు, కుంటలకు వరదతో పోటెత్తుతున్నది. గోదావరి తీర గ్రామాలను కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రమాదపు హెచ్చరికలు జారీ చేశారు.

ప్రాజెక్టును సందర్శిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే

ఎల్లంపల్లిని సందర్శించిన మంత్రి శ్రీధర్‌బాబు

గోదావరిఖని/అంతర్గాం, సెప్టెంబర్ 3: రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అంతర్గాం మండలంలోని ఎల్లంపల్లి ప్రాజెక్టును మంగళవారం సందర్శించారు. కడెం, శ్రీరాంసాగర్ ప్రాజెక్టుల నుంచి భారీగా వరదనీరు వచ్చి చేరుతుండడంతో ఎల్లంపల్లి ప్రాజెక్టు ముంపు ప్రాంతాలను పరిశీలించేందుకు ఆయన ప్రాజెక్టు వద్దకు చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో నీటి విడుదలకు సంబంధించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టర్‌కు సూచనలు చేశారు. అంతకు ముందు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సైతం ప్రాజెక్టును సందర్శించారు. ప్రాజెక్టు సమీపంలో గోదావరికి ప్రత్యేక పూజలు చేసి చీరె, సారె సమర్పించారు. అనంతరం మండలంలోని పలు ముంపు గ్రామాల్లో పర్యటించి వరద నష్టం అంచనా వేశారు. ఆయా కార్యక్రమాల్లో కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం సీపీ ఎం శ్రీనివాసులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

ఎల్లంపల్లి బ్యాక్ వాటర్ పరిశీలన

పాలకుర్తి, సెప్టెంబర్3: పాలకుర్తి మండలం కుక్కలగూడూర్, వేంనూర్ గ్రామాలకు చేరుకున్న ఎల్లంపల్లి ప్రాజెక్టు బ్యాక్‌వాటర్‌ను బసంత్‌నగర్ ఎస్ఐ బీ స్వామి పరిశీలించారు. బ్యాక్‌వాటర్ సమీపానికి వ్యవసాయ పనులకు రైతులుగాని, గీత కార్మికులు గాని వెళ్లవద్దని హెచ్చరికలు జారీచేశారు.

పరిహారం చెక్కు అందజేస్తున్న ఎంపీ వంశీకృష్ణ, ఎమ్మెల్యే, నాయకులు

వరద బాధితులకు పరిహారం చెక్కులు అందజేత

కాల్వశ్రీరాంపూర్, సెప్టెంబర్3: కొత్తపల్లి నక్కల ఒర్రె వరదల్లో చిక్కుకొని మృతి చెందిన చెప్యాల పవన్, కూనారం పెద్ద చెరువులో చేపల వల కడుతూ గల్లంతైన వీణవంక మండలంలోని బేతిగల్ గ్రామానికి చెందిన గోస్కుల కుమార్ కుటుంబాలను కాల్వశ్రీరాంపూర్‌లో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్యే విజయరమణారావు మంగళవారంపరామర్శించారు. ప్రభుత్వం ద్వారా పరిహారం మంజూరు చేయగా పవన్ తల్లి స్వరూపకు రూ.5లక్షలు, గోస్కుల కుమార్ భార్య స్వప్నకు రూ.5లక్షల విలువైన చెక్కులను అందించారు.ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాలను ఓదార్చారు.ప్రస్తుతం కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన పంటలపై సర్వే చేయించి పరిహారం అందజేస్తామని పేర్కొన్నారు. విపత్తులతో ప్రాణాలు పోయిన పశువులకు రూ.50వేలు, గొర్రెలు, మేకలకు రూ.5వేలు ప్రభుత్వం ఇస్తున్నదన్నారు. కాల్వశ్రీరాంపూర్‌లో పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఇన్‌చార్జి తహసీల్దార్ శంకర్ మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్, విండో చైర్మన్ చదువు రాంచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ తులా మనోహర్‌రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య, నాయకులు చేతి ధర్మయ్య, శివరామకృష్ణ, అల్లం దేవేందర్, బంగారి రమేశ్ పాల్గొన్నారు.

మహిళల భద్రత కోసమే షీటీమ్

ఫర్టిలైజర్‌సిటీ, సెప్టెంబర్ 3: మహిళల భద్రతే ధ్యేయంగా షీటీమ్ పనిచేస్తుందని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కమిషనరేట్ పరిధిలో రెండు షీటీమ్ బృందాలు నిరంతరం మహిళలు, విద్యార్థుల కోసం పనిచేస్తున్నాయని, ఎక్కడ ఇబ్బందులు ఎదురైనా షీటీమ్‌ను సంప్రదించాలన్నారు. మహిళలకు ఎప్పుడు ఆదప వచ్చిన 6303923700 నంబర్‌కు, లేదా 100 డయల్‌ను సంప్రదించాలని సీపీ తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

రామగిరి, సెప్టెంబర్ 3: ఆర్జీ-3, ఏపీఏ ఏరియాల సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షకురాలిగా పని చేయడానికి మహిళల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పర్సనల్ విభాగం అధిపతి సుదర్శనం మంగళవారం ప్రకటనలో తెలిపారు. టైలరింగ్, మగ్గం వర్క్స్, జాబ్ బ్యాగ్స్ తయారీ తదితర నైపుణ్యాభివృద్ధి కోర్సుల శిక్షకురాలిగా పని చేయడానికి ఆసక్తి గల సింగరేణి ఉద్యోగుల కుటుంబ మహిళలు, పరిసర గ్రామాల వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. అనుభవ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు, విద్యార్హత ధృవీకరణ పత్రాలు జత చేసి ఆర్జీ-3 జీఎం కార్యాలయంలోని పర్సనల్ విభాగంలో ఈనెల 10న సాయంత్రం 5 గంటల్లోగా అందజేయాలని కోరారు.

వంట సహాయకుల కోసం

ధర్మారం,సెప్టెంబర్3:ధర్మారం మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్ లో వంట చేసేందుకు అసిస్టెంట్ కుక్స్ పోస్టులను కాంట్రాక్టు ప్రాతిపదికన భర్తీకి అర్హులైన మహిళల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈవో ఛాయాదేవి మంగళవారం ప్రకటనలో తెలిపారు. వివరాలకు ధర్మారం కేజీబీవీలో స్పెషల్ ఆఫీసర్‌కు ఈ నెల9లోగా దరఖాస్తులు అందజేయాలని పేర్కొన్నారు. వివరాలకు 87902 96432ను సంప్రదించాలని వివరించారు.

నేటి నుంచి క్రీడా పోటీలు

రామగిరి, సెప్టెంబర్ 3: సింగరేణి ఆర్జీ-3, ఏపీఏ ఏరియాల డబ్ల్యూపీఎస్ ఆధ్వర్యంలో 2024-25కు గాను నిర్వహించనున్న ఇంటర్ డిపార్ట్‌మెంటల్ క్రీడా పోటీలు ఈనెల 4న ప్రారంభించనున్నట్లు ఆర్జీ-3 పర్సనల్ విభాగాధిపతి సుదర్శనం ప్రకటనలో తెలిపారు. ఆర్జీ-3 జీఎం సుధాకర్ రావు, ఏపీఏ జీఎం వెంకటేశ్వర్లు క్రీడా పోటీలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. క్రీడాకారులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఆసక్తి గల క్రీడాకారులు గనులు, విభాగాధిపతుల ముందస్తు అనుమతితో నిర్ణీత సమయంలో పాల్గొనాలని కోరారు.

ఆర్జీ-3 క్రీడా కో-ఆర్డినేటర్‌గా కేవీఎన్ రెడ్డి

సింగరేణి ఆర్జీ-3 ఏరియా డబ్ల్యూపీఎస్ క్రీడా కో-ఆర్డినేటర్‌గా కేవీఎన్ రెడ్డిని నియమించినట్లు అధికార ప్రతినిధి తెలిపారు. తన నియామకానికి సహకరించిన గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నాయకులు, అధికారులు, క్రీడాకారులకు కృతజ్ఞతలు తెలిపారు.

కార్మిక సమస్యలపై దశల వారీగా ఆందోళనలు

యైటింక్లయిన్‌కాలనీ, సెప్టెంబర్ 3 : దేశ వ్యాప్తంగా ఉన్న బొగ్గు గని కార్మిక సమస్యలపై దశల వారీగా ఆందోళనలు చేయనున్నట్లు బీఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య తెలిపారు. ఆర్జీ-2 ఏరియాలోని వీకేపీ గనిపై నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. దేశవ్యాప్తంగా వున్న అన్ని బొగ్గు గనుల్లో పారిశ్రామిక సంబంధాలు ఒకేలా ఉండాలని కోరారు. సింగరేణిలో కూడా చెక్‌అప్ సిస్టమ్‌ను ప్రవేశపెట్టాలని విన్నవించారు. 2023-24 సంవత్సరంలో సంస్థ ఆర్జించిన లాభాలా వాటాను 40శాతం చెల్లించాలని కోరారు. సీఎంపీఎఫ్ భవిష్యనిధిలో జరిగిన కుంభకోణంపై సీబీఐతో దర్యాప్తు చేయించి బాధ్యులపై చర్యలు తీసుకుని రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వై సారంగపాణి, వడ్డెపల్లి కుమారస్వామి, మాదాసు రవీందర్, యాదగిరి నరేశ్, అంబోజి శివాజీ, నూతి శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

నిత్యం 2లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేపట్టాలి

గోదావరిఖని, సెప్టెంబర్ 3: సింగరేణిలో ఇకనుంచి రోజుకు 2 క్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలని సింగరేణి సీఎండీ సీఎండీ బలరామ్ అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన సంస్థ డైరెక్టర్లు, గనుల జీఎంల సమీక్ష సమావేశంలో ఆయన వెల్లడించారు. ఈ ఆర్థిక సంవత్సరం నిర్ధేశించిన లక్ష్య సాధనలో భాగంగా సెప్టెంబర్ నెలలో రోజుకు రెండు లక్షల టన్ను బొగ్గు ఉత్పత్తి చేపట్టాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్ధేశించుకున్న 72 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించుకోవడానికి ప్రణాళికబద్ధంగా పని చేయాలన్నారు. ఇక్కడ సంస్థ డైరెక్టర్లు సత్యనారాయణ రావు, ఎన్‌వీకే శ్రీనివాస్, వెంకటేశ్వర్‌రెడ్డి, జీఎం కోర్డినేటర్ ఎస్‌డీఎం సుభాని, జీఎం సీపీపీ జకర్కం రమేశ్, రవిప్రసాద్, కార్పొరేటర్ జీఎంలు ఉన్నారు.

రుణమాఫీ కోసం సంప్రదించాలి

మంథని, సెప్టెంబర్ 3: రేషన్ కార్డు లేని కారణంగా రుణమాఫీ పొందని రైతులు సంబంధిత వ్యవసాయశాఖ కార్యాలయంలో సంప్రదించాలని మంథని ఏడీఏ అంజలి సూచించారు. మంథని వ్యవసాయ శాఖ కార్యాలయంలో మంగళవారం ఆమె మాట్లాడారు. డివిజన్ పరిధిలోని మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్ మండలాల్లోని గ్రామాలు, బ్యాంకుల వారిగా రుణమాఫీ కానీ 1758 మంది రైతుల లిస్టు తమ కార్యాలయానికి వచ్చిందన్నారు. వీరందరి వ్యక్తి గత ఆధార్ కార్డులతో పాటు కుటుంబ సభ్యుల ఆధార్‌కార్డు, బ్యాంక్, పట్టాదారు పాస్ పుస్తకాలతో వ్యవసాయ కార్యాలయంలో సంప్రదిస్తే అధికారులు వెరిఫై చేసిన అనంతరం వారితో సెల్ఫీ ఫోటో దిగి యాప్‌లో అప్‌లోడ్ చేసి రుణమాఫీకి పంపిస్తామని చెప్పారు. రేషన్ కార్డు లేకున్నా రుణమాఫీకి అర్హత పొందవచ్చన్నారు. ఇప్పటి వరకు 600 మంది రైతుల వివరాలను గ్రూపింగ్ చేసినట్లు వివరించారు.

ప్రభుత్వ దవాఖాన తనిఖీ

సుల్తానాబాద్‌రూరల్, సెప్టెంబర్ 3: పట్టణంలోని ప్రభుత్వ దవాఖానను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణరావు మంగళవాం తనిఖీ చేశారు. హాస్పిటల్‌లోని వార్డులను ఎమ్మెల్యే పరిశీలించారు. వార్డుల్లో చికిత్స పొందుతున్న పేషేంట్లతో వైద్య సదుపాయాల గురించి అడిగితెలుసుకున్నారు. హాస్పిటల్లో జనరేటర్, ఈసీజీ ఇతత వైద్య సదుపాయాలను త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తాని ఎమ్మెల్యే తెలిపారు. హాస్పిటల్ సూపరింటెండెంట్ రమాదేవి,డాక్టర్లు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

అర్హులకు రేషన్ కార్డులు, హెల్త్ కార్డులు

అర్హులందరికీ రేషన్ కార్డులు, హెల్త్ కార్డులు అందించేందుకు ఈ నెల 17 నుంచి గ్రామగ్రామాన రెండో విడుత ప్రజా పాలన నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే విజయ రమణారావు తెలిపారు. సుల్తానాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో 49 మందికి కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి-రాజమల్లు, వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత-కృష్ణ, తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపీడీవో దివ్యాదర్శన్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, ఉన్నారు.

సింగరేణి సీఎండీని కలిసిన కళాకారులు

కోల్‌సిటీ, సెప్టెంబర్ 3: రామగుండం ప్రాంతంలోని కళాకారులు హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సీఎండీ బలరామ్ నాయక్‌ను మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా సీఎండీకి పలు సమస్యలు వివరించి, పరిష్కరించాలని కోరారు. ఐక్య వేదిక గౌరవ సలహాదారులు కవ్వంపల్లి స్వామి, అధ్యక్షుడు సాధనవేణి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి పులియాల సతీశ్, రామగుండం రీజియన్ ఉపాధ్యక్షులు హమీద్, సాన జలపతి, నగునూరి శివకుమార్ పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రత పాటించాలి

పెద్దపల్లి, సెప్టెంబర్3: జిల్లాలో భారీ వర్షాలు పడుతున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశముందని ప్రజలు వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించాలనిడీఎంహెచ్‌వో కే ప్రమోద్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలని, వేడి ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని పేర్కొన్నారు.

విజయవంతం చేయాలి

పెద్దపల్లి, సెప్టెంబర్3: పోషణ్ మాసోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ అరుణ శ్రీ సూచించారు. జిల్లా కేంద్రంలోకలెక్టరేట్‌లో రాష్ట్రీయ పోషణ్ మాసం (పోషణ మాహ్ -2024) కార్యక్రమాలను మంగళవారం ప్రారంభించారు. ప్రత్యేకంగా రూపొందించిన పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో పోషణ్ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ అనిల్ కుమార్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రవూఫ్ ఖాన్, డీఈవో డీ మాధవి, డీఎంహెచ్‌వో కే ప్రమోద్‌కుమార్, సీడీపీవోలు కవిత, అలేఖ్య, పుష్పలత, పోషణ్ అభియాన్ సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దపల్లిరూరల్, సెప్టెంబర్ 3: పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో అంగన్ వాడీ కేంద్రాల్లో మంగళవారం పోషణ్ మా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్లు రేఖ, శ్రీదేవిలతో పాటు తదితరులు ఉన్నారు.

పోస్టింగ్ ఉత్తర్వులు అందజేత

రామగిరి, సెప్టెంబర్ 3: సింగరేణి ఏపీఏ ఏరియా ఎంవీటీసీలో 48 రోజుల పాటు శిక్షణ పూర్తి చేసుకున్న 30 మంది డిపెండెంట్లకు ఏపీఏ జీఎం కే.వెంకటేశ్వర్లు మంగళవారం పోస్టింగ్ ఉత్తర్వులు అందజేశారు. కార్యక్రమంలో పీఓ నాగేశ్వరరావు, పర్సనల్ విభాగాధిపతి సుదర్శనం, డీవైపీఎం సునీల్ ప్రసాద్, ఎంవీటీసీ మేనేజర్ మల్లన్న, ఏఎల్‌పీ అడిషనల్ మేనేజర్ సునీల్ కుమార్, క్రాంతి కిరణ్ తదితరులున్నారు.

రుణమాఫీ వర్తింజేయాలి

జ్యోతినగర్(రామగుండం), సెప్టెంబర్ 3: రాష్ట్ర ప్రభుత్వం రైతులందరికీ ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ అమలు చేయాలని బీజేపీ రామగుండం నియోజకవర్గ ఇన్‌చార్జి కందుల సంధ్యరాణి డిమాండ్ చేశారు. మంగళవారం రామగుండం తహసీల్దార్ కార్యాలయం ఎదుట పార్టీ శ్రేణులతో కలిసి ధర్నా చేశారు. ఇక్కడ నాయకులు పిడుగు కృష్ణ, బోడకుంట సుభాష్, కోమల మహేశ్, కొండపర్తి సంజీవ్, మిట్టపల్లి సతీశ్, బాణాల స్వామి, కోడూరి రమేశ్, గోపగాని నవీన్, రాజ్‌కుమార్, మహేశ్, వీరేశం, సురేశ్, భాస్కర్, రాజేందర్, చిరంజీవి, నర్సింగ్, నర్స య్య, రాజమల్లు, తిరుపతి, కిషన్, లచ్చన్న, రాజేశ్ నాయక్ ఉన్నారు.

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

మంథని, సెప్టెంబర్ 3: అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఫిర్యాదు చేసినట్లు మంథని మాజీ ఉప సర్పంచ్ ఇనుముల సతీశ్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం హైకోర్టు రిజిస్ట్రార్, జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునస్వామికి ఫిర్యాదు చేశారు. మంథని మున్సిపల్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై హైకోర్టులో దాఖలు చేసిన ప్రజా ప్రయోజనాల వాజ్యంపై (పిల్)విచారణ కొనసాగుతూ, కేసు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. అక్రమ నిర్మాణాలపై గత మార్చి 12న మూడు భవనాలను పాక్షికంగా కూల్చి వేయగా, మరో రెండు భవనాలను సీజ్ చేశారన్నారు. ఆ అక్రమ నిర్మాణాల్లో మళ్లీ కట్టడాలు మొదలయ్యాయన్నారు. మంథని రెడ్డి సేవా సంక్షేమ సంఘం భవనాలను కూడా కూడా తొలగించాలని ప్రయత్నాలు చేస్తున్నారన్నారు.

బాధిత కుటుంబానికి సాయం

పెద్దపల్లి టౌన్, సెప్టెంబర్3: ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సీనియర్ జర్నలిస్టు పెర్క రమేశ్ కుటుంబ సభ్యులకు పెద్దపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం రూ. 16 వేలు అందజేశారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ప్రెస్ క్లబ్ బాధ్యులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

50కిలోల బియ్యం అందజేత

పెరిక రమేశ్ కుటుంబానికి దళిత లేబర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బొంకూరి కైలాసం ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం అందజేశారు. ఇక్కడ అంబాల నరేశ్, జనగామ జనార్దన్, ముప్పిడి శ్రీనివాస్, మంథని వెంకటేశ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు బియ్యం అందజేత

కాల్వశ్రీరాంపూర్, సెప్టెంబర్3: పందిల్ల గ్రామానికి చెందిన చిలుముల అంకూస్ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని మాజీ జడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుని కుటంబ సభ్యులకు బియ్యంతో పాటు రూ.2వేలు అందించారు.

ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా భాస్కర్

సుల్తానాబాద్‌రూరల్, సెప్టెంబర్ 3: ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడిగా కొమురవెల్లి భాస్కర్, గౌరవ అధ్యక్షుడిగా కొమురవెల్లి రామ్మూర్తి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సెక్రటరీగా తొడుపునూరి రాజేంద్ర ప్రసాద్, కోశాధికారిగా కొమురవెల్లి శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు. మహిళా విభాగం అధ్యక్షురాలిగా బాదం వాణి ఎన్నికయ్యారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లంకి లింగమూర్తి ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఎన్నికైన వారిని సన్మానం చేశారు. కార్యక్రమంలో వాసవి మాత దేవాలయం చైర్మన్ చకిలం మారుతి, పల్ల శ్రీనివాస్, ఎల్లంకి రాజన్న, శివనతి ప్రసాద్, అల్లంకి హరీశ్, రామిడి హాసినితో పాటు తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

PLOT FOR SALE

★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి, అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326217

PLOTS FOR SALE

★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

ప్రజా సమస్యలు పరిష్కరిస్తాం

ధర్మారం, స